ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలి

- నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి
- కొనసాగుతున్న ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

సోన్, జనవరి 3 : ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సోన్‌లో జరిగిన ప్రజా పాలన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు దరఖాస్తు ఫారంలు అందేలా చూసుకోవాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే నల్లా ఇంద్రకరణ్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్‌రెడ్డి, తహసీల్దార్ శివరాజ్, ఎంపీపీ బర్ల మానస హరీశ్‌రెడ్డి, నాయకులు నరేశ్, శ్రీనివాస్‌వర్మ, ఏపీఎం గంగామణి, రమణ, గడ్డం నర్సయ్య, అమృత్, మత్తెన్న, సంతోష్, అశోక్, తదితరులున్నారు.

సోన్ : మహిళ నుంచి దరఖాస్తును స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

కుంటాల : కల్లూర్ కౌంటర్ వద్ద దరఖాస్తును స్వీకరిస్తున్న భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి

అర్హులకు సంక్షేమ ఫలాలు అందేలా కృషిచేస్తా

లక్ష్మణచాంద, జనవరి 3 : ప్రభుత్వం ద్వారా అందించే సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందేల కృషిచేస్తానని ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. నర్సాపూర్ (డబ్ల్యూ) గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. బాబాపూర్‌లోని మల్లన్న ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ కాహితీ లలిత, ఎంపీడీవో శేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు. మల్లాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్ పాల్గొన్నారు. గ్రామస్తులతో మాట్లాడారు. మల్లాపూర్, తిర్‌పెల్లి, నర్సాపూర్(డబ్ల్యూ) గ్రామాలలో ప్రాజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

భైంసాటౌన్, జనవరి 3 : అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అన్ని వర్తిస్తాయని ఆర్డీవో కోమల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. మండలంలోని కామోల్, ఎగ్గాం, ఖత్‌గాం, బిజ్జూర్ గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. తహ సీల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో గోపాల కృష్ణారెడ్డి, డీఎల్పీవో శివకృష్ణ, ఎంపీవో మోజమ్ హుస్సేన్, సర్పంచ్‌లు ముత్తవ్వ, రాజు, సంజీవ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు అమేందర్ రెడ్డి పాల్గొన్నారు.

సారంగాపూర్ : కోలూర్‌లో అభయహస్తం దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు

కుంటాలలో..

కుంటాల, జనవరి 3 : మండలంలోని కల్లూర్, కుంటాల గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం కింద అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ జరిగింది. గ్రామాల్లో కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించారు. కల్లూరు కేంద్రాన్ని ఆర్డీవో కోమల్ రెడ్డి సందర్శించారు. ఎంపీపీ అప్కా గజ్జారాం, వైస్ ఎంపీపీ పసుల మౌనిక, సర్పంచ్‌లు సమత వెంకటేశ్, పద్మాబాయి లక్ష్మణ్ పటేల్, ఎంపీటీసీలు, ప్రత్యేకాధికారి మసాన్ రావు, టీం లీడర్లు ఎజాజ్ అహ్మద్, దేవేందర్‌రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

భైంసా, జనవరి 3 : ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలకు ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకోవాలని పలువురు పేర్కొన్నారు. భైంసాలోని 21, 22 వార్డులకు ముస్లిం ఫంక్షన్, బోయిగల్లీ సంఘంలో దరఖాస్తులను స్వీకరించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

నిర్మల్‌లో..

నిర్మల్ అర్బన్, జనవరి 3 : జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్‌తో పాటు ఇతర వార్డుల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా పథకాలకు అర్హులైన ప్రజలు అభయ హస్తం పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ మేడారం అప్ప-ప్రదీప్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు.

తానూర్‌లో..

తానూర్, జనవరి 3 : మండలంలోని కోలూర్, హిప్నెల్లితండా, మొగిలి, మసల్గ తండా గ్రామాల్లో అధికార యంత్రాంగం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. దరఖాస్తులను ప్రజల నుంచి స్వీకరించారు. గ్రామ సర్పంచ్‌లు తాన్‌సింగ్, చంద్రకళ శ్రీనివాస్‌రెడ్డి, పుండ్లిక్, ఎంపీటీసీ లక్ష్మణ్, ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, తహసీల్దార్ లింగా మూర్తి, ఏపీవో గంగాధర్ పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో..

ఖానాపూర్, జనవరి 3 : 9వ వార్డులో ప్రజాపాలన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మెప్మా సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పాతతర్లపాడులో..

ఖానాపూర్ రూరల్, జనవరి 3 : ఖానాపూర్ మండలం పాత తర్లపాడు గ్రామంలో బుధవారం ప్రజా పాలన కార్యక్రమం జరిగింది. ఎంపీపీ మోహిద్ దరఖాస్తులను స్వీకరించారు. సర్పంచ్ పడిగెల సునంద, రాజశేఖర్, కార్యదర్శి అక్షిత, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దస్తురాబాద్‌లో..

దస్తురాబాద్, జనవరి 3 : మండలంలోని మల్లాపూర్ గోండు గూడెం(జీ), బుట్టాపూర్ గ్రామ పంచాయతీల్లో అధికారులు ప్రజా పాలన కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ప్రజల నుంచి ప్రజాప్రతినిధులు, అధికారులు స్వీకరించారు. తహసీల్దార్ ఎండీ జాకీర్, ఎంపీడీవో విజయ్ భాస్కర్ రెడ్డి ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ముధోల్‌లో..

ముధోల్, జనవరి 3 : మండల కేంద్రంతో పాటు చింతకుంట గ్రామంలో ప్రజాపాలన ఎంపీడీవో సురేశ్ బాబు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. చింతకుంట, వడ్తాల సర్పంచ్‌లు రాజేందర్, విఠల్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

కడెంలో..

కడెం, జనవరి 3 : కొత్తమద్దిపడగ, పాతమద్దిపడగ, కడెంపెద్దూర్, కన్నాపూర్ గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తుల ప్రక్రియ కొనసాగింది. డీఆర్డీవో విజయలక్ష్మి స్థానిక అధికారులతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో ఉపేందర్, ఏపీవో జయదేవ్, సర్పంచ్‌లు జడ రాజమణి ఇందూర్‌నేత, కాపు రపు ప్రవీణ్, కొండపురం అనూష లక్ష్మణ్, నరేందర్‌రెడ్డి, తదితరులున్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి

సమావేశానికి హాజరైన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, నాయకులు

నిర్మల్ అర్బన్/ఖానాపూర్/కడెం, జనవరి 3 : త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికునిలా పని చేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన పార్ల మెంట్ నియోజక వర్గ సన్నాహక సమావేశానికి జిల్లాకు చెందిన ముఖ్యనాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. 3వ తేదీ నుంచి 13 వరకు మొదటి విడత సమావేశాలు..సంక్రాంతి తర్వాత రెండో విడుత సమావేశాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశానికి మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ హాజరయ్యారు. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఎన్నికల్లో గెలుపుకోసం తీసుకోవాల్సిన ప్రణాళికలపై చర్చించారు. అలాగే బీఆర్ఎస్ నేత భూక్యా జాన్సన్ నాయక్ ఎమ్మెల్సీ దండె విఠల్, నాయకులు రాజగంగన్న, ప్రదీప్, నరేందర్‌రెడ్డి, పలు మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రిని కలిసిన ఆలయ వైదిక బృందం

ఉపముఖ్యమంత్రి దంపతులను ఆశీర్వదిస్తున్న వైదిక బృందం

బాసర, జనవరి 3 : బాసర సరస్వతీ అమ్మవారి ఆలయ వైదిక బృందం బుధవారం తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిశారు. తెలంగాణ రాష్ట్ర భవన్‌లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా బాసర సరస్వతీ అమ్మ వారి ఆలయ విశిష్టతలను వివరించారు. త్వరలోనే బాసరకు వస్తానని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని వైదిక బృందం తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు సంజీవ్ పాల్గొన్నారు.

బసవేశ్వరుడి అడుగుజాడల్లో నడవాలి

ముధోల్, జనవరి 3 : ముధోల్ మండలంలో విట్టోలిలో జరిగిన మహాత్మా బసవేశ్వర విగ్రహ ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే రామారావు పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 12వ శతాబ్దపు విప్లవ కారుల్లో బసవేశ్వరుడు ఒకరని, మనషులంతా ఒక్కటేనని కులమతాలు లేవని శివుడే సత్యం, నిత్యమని నమ్మిన గొప్ప సిద్ధాంతకర్తని, ఆయన అడుగు జాడల్లో నడవాలని హితవు పలికారు. ఇందులో ఆయా గ్రామాల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

బసవేశ్వర విగ్రహాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్ →

నేడు నీటి విడుదల

ఖానాపూర్ రూరల్, జనవరి 3 : సదర్మాట్ ఆయకట్టు కాలువకు ఈ జనవరి 4న నీటిని విడుదల చేస్తున్నట్లు మిషన్ కాకతీయ అధికారులు ఎస్ఈ సుశీల్ కుమార్, ఈఈ రామారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నీటి విడుదల కార్యక్రమానికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు హాజరు అవుతారని తెలిపారు. నీటిని వృథా చేయకుండా వినియోగించుకోవాలని రైతులకు సూచించారు.

జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపిక

ఎంపికైన మౌనిక

దస్తురాబాద్, జనవరి 3 : దేవుని గూడెం మారుమూల గ్రామానికి చెందిన పోరండ్ల పోరండ్ల మౌనిక జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైందని రాష్ట్ర సైక్లింగ్ సంఘం అధ్యక్షుడు, మల్లా రెడ్డి, విజయ్ కాంత్, శ్రీనివాసులు, వెంకట నర్సయ్య తెలిపారు. ఇటీవల సిద్దిపేట జిల్లాలోని జరిగిన రాష్ట్ర స్థాయి రోడ్డు సైక్లింగ్ పోటీలను నిర్వహించారు. ఇందులో తృతీయ స్థానంలో నిలిచి జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈ నెల 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు కర్ణాటకలోని విజయపురలో నిర్వహించనున్న పోటీల్లో మౌనిక పాల్గొన నున్నది.

నేతలు ప్రజల హృదయాల్లో నిలిచిపోవాలి

నిర్మల్ అర్బన్, జనవరి 3 : రాజకీయ నాయకులు ప్రజల హృదయాల్లో నిలిచిపో వాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిని మంగళవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులున్నారు.

ముందస్తు సంక్రాంతి సంబురాలు

భైంసా, జనవరి 3 : భైంసాలోని అల్ఫోర్స్ పాఠశాలలో బుధవారం ముందస్తు సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విలువలతో కూడిన సంస్కృతిని విద్యార్థులకు నేర్పించడం తమ ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో మ్యాథ్స్‌డే, ఫ్రూట్స్ డే నిర్వహించారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే రామారావు పటేల్‌ను తన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించారు.

భైంసా : ఎమ్మెల్యే రామారావు పటేల్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నరేందర్ రెడ్డి

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హాంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

టాస్క్‌ఫోర్స్ పోలీసుల అదుపులో యువకులు

లోకేశ్వరం, జనవరి 3 : నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలానికి చెందిన ఇద్దరు యువకులను ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు బుధవారం అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మండలంలోని గడ్‌చాంద గ్రామానికి చెందిన ఒకరు, పిప్రి గ్రామానికి చెందిన మరొకరిని హైదరాబాద్ నుంచి వచ్చిన టాస్క్‌ఫోర్స్ అధికారులు వెంట తీసుకెళ్లారు. వారిని ముందుగా లోకేశ్వరం పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి, ఇక్కడి అధికారుల అనుమతితో వెంట తీసుకెళ్లినట్లు తెలిసింది. వీరిలో ఒక వ్యాపారి నుంచి కల్లులో కలిపే ఒక రకమైన రసాయనం కొనుగోలు చేసినట్లు సమాచారం. ఆ రసాయనం ఎవరికైనా విక్రయించారా, మరింత సమాచారం రాబట్టేందుకు అధికారులు ఈ యువకులను వెంట తీసుకెళ్లినట్లు సమాచారం. యువకులను టాస్క్‌ఫోర్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు తమకు సమాచారం లేదని భైంసా ఎక్సైజ్ సీఐ తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 3 : సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ విభాగం ఇన్‌చార్జి పీ రవికుమార్ పేర్కొన్నారు. నిర్మల్ లోని విన్నర్ స్కూల్ లో సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణపై పాఠ శాల విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

నిర్మల్ అర్బన్, జనవరి 3 : బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 193వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, కళాశాలలో జయంతిని నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు కృష్ణం రాజు, జిల్లా అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్, కత్రోజు అశోక్, సిరికొండ రమేశ్, కిషన్, కళాశాల ప్రిన్సిపాల్ సంతోష్, ఏటీపీ నారాయణ, సురేశ్ రాజ్, నాగరాజు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భీంరావు, అధ్యాపకులు పీజీ రెడ్డి తదితరులున్నారు.

నిర్మల్ టౌన్ : సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

కడెం: మద్దిపడగలో..

నిర్మల్ టౌన్, జనవరి 3 : నిర్మల్‌లోని సోఫీ నగర్ గురుకుల పాఠశాలతో పాటు ఎస్ఎఫ్ఐ, సీఐటీయు, తదితర సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ గంగశంకర్, ఉపాధ్యాయులు, నాయకులు వెంకటస్వామి, రాజన్న, జగన్ మోహన్, కిషన్, సురేశ్ పాల్గొన్నారు.

భైంసాలో..

భైంసా, జనవరి 3 : పట్టణంలోని బుద్ధ విహార్‌లో సావిత్రీబాయి పూలే జయంతి నిబీసీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు సుంకెట పోశెట్టి, గంగాదర్, లక్ష్మణ్ చంద్రే, అబారావు ఉన్నారు. మేధా హైస్కూల్‌లో గాంధీ బాల సేవా సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సందీప్ పాటిల్ గాంధీ బాలా సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జాదవ్ పుండలిక్ రావు పాటిల్, పాఠశాల డైరెక్టర్ సిందే ప్రేమానంద్, కరస్పాండెంట్ ఎం శ్రీకాంత్, ప్రిన్సిపాల్ సిందే సాయినాథ్ పాటిల్, ఉపాధ్యాయులు సాహెబ్ రావు, స్వప్న, అవినాష్, భాస్కర్ పాల్గొన్నారు.

భైంసా మండలంలో..

భైంసాటౌన్, జనవరి 3 : మండలంలోని కామోల్, మీర్జాపూర్ ప్రభుత్వ పాఠశాలల్లో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సావిత్రిబాయి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కామోల్ పాఠశాల హెచ్ఎం సంజన, ఉపాధ్యాయులు కడారి దశరథ్, కార్యదర్శులు గాయత్రి, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు. తిమ్మాపూర్‌లో దళిత బహుజన నాయకులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ చాకేటి లస్మన్న, ఎంపీటీసీ చాకేటి అశోక్, శేఖర్, గౌతం, సాయిలు, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

తానూర్‌లో..

తానూర్, జనవరి 3 : మండలంలోని ఎల్వీ, భోసి శ్రీసరస్వతి శిశుమందిర్ పాఠశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పులే చిత్రపటానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పూల మాలలు వేసి పూజలు నిర్వహించారు. ఎల్వీ పాఠశాల హెచ్ఎం నరేందర్, శ్రీ సరస్వతీ శిశుమందిర్ ప్రధానాచార్యుడు దత్తాత్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుంటాలలో..

కుంటాల, జనవరి 3 : శాంతినికేతన్ విద్యా నిలయంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రిన్సిపాల్ సంతోష్, తదితరులు పాల్గొ న్నారు.

దస్తురాబాద్‌లో..

దస్తురాబాద్, జనవరి 3 : మండలంలోని ప్రభుత్వ పాఠశాల, కేజీబీవీ, ఆశ్రమ పాఠశాలలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాగా బుట్టాపూర్ ప్రాథమికొన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను హెచ్ఎం బ్రహ్మచారి, విద్యార్థులు సన్మానించారు. హెచ్ఎం గంగాధర్, వామన్, కోటవేణు, మల్లయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సోన్‌లో..

సోన్, జనవరి 3 : సోన్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలతో పాటు పాక్‌పట్ల, మాదాపూర్, కడ్తాల్, వెంగ్వాపేట్, చిట్యాల్, తదితర గ్రామాల్లోని ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దిలావర్‌పూర్‌లో..

దిలావర్‌పూర్ జనవరి 3 : సిర్గాపూర్ లోని ప్లేయర్ ఉన్నత పాఠశాల, సాంగ్వీ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మురళీమనోహర్‌రెడ్డి, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముధోల్‌లో..

ముధోల్, జనవరి 3 : ముధోల్‌లోని పంచాయతీ కార్యాలయంతో పాటు నాగార్జున నగర్, యశ్వంత్ నగర్‌లో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముధోల్ సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్ , ఈవో పోతన్న యాదవ్, జూనియర్ అసిస్టెంట్ అనూష, ఉప సర్పంచ్ సంజు, దళిత సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కడెంలో..

కడెం, జనవరి 3 : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలతో పాటు, కొత్తమద్దిపడగ గ్రామ పంచాయతీ ఆవరణలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కొత్తమద్దిపడగ పంచాయతీలో డీఆర్డీవో విజయలక్ష్మిని మహిళలను సత్కరించారు.తహసీల్దార్ రాజేశ్వరి, ఏవో సంధ్యారాణి, సర్పంచ్ జడ రాజమణి, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజేశ్‌నాయక్, ఉపాధ్యాయులు బలరాం నాయక్, రాంజీ, బంజారా సంఘం నాయకులు హపావత్ రాజేందర్, ఉపాధ్యాయులు వత్సల, స్వరూప, తదితరులున్నారు.

అత్యుత్తమ వైద్య సేవలందించాలి

దవాఖానను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ అర్బన్, జనవరి 3 : ప్రజలకు అత్యుత్తమ వైద్యసేవలందించాలని నిర్మల్ ఎమెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నా రు. బుధవారం నిర్మల్‌లోని శివాజీ చౌక్‌లో నూతన భవనంలోకి మార్చిన దేవిబాయి దవాఖానను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రైవేటు దవాఖానల నిర్వాహకులు లాభాపేక్ష లేకుండా సామాజిక దృక్పదంతో ముందుకు సాగాలని సూచించారు. దవాఖాన ఏర్పాటు చేసిన వైద్యులు అవినాశ్ దంపతులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో దేవిబాయి దవాఖాన వైద్యులు చంద్రిక అవినాశ్, రాంచంద్రారెడ్డి, రనీత్, మనోజ్, ప్రశాంత్, శ్రీకాంత్, నర్సింహా రెడ్డి, అమరేశ్వర్, రవి, రత్నాకర్ పాల్గొన్నారు.

ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించాలి

మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 3 : జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించాలని జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్ పేర్కొన్నారు. జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో ఇంటిగ్రే టెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్‌ఫాంపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. మలేరియా సంబంధించిన ఎల్ఎస్, పీ ఫాంలను పోర్టల్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. ఐహెచ్ఐపీ పోర్టల్ ఎల్ ఎస్ ఫాం నమోదుపై సిబ్బందికి డాటా మేనేజర్ ముత్యం శిక్షణ ఇచ్చారు. కార్యక్రమ నిర్వహణ అధికారులు రాజారమేశ్, రవీందర్‌రెడ్డి, డిప్యూటీ జిల్లా మీడియా విస్తరణ అధికారి రవీందర్, హెల్త్ ఎక్స్‌టెన్షన్ అధికారులు, హెల్త్ సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

లక్ష్మణచాంద, జనవరి 3 : మండలంలోని బాబాపూర్ గ్రామంలో మల్లన్న దేవుని విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల యాదవ సంఘం సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం కనుల పండువగా జరిగింది. ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి పూజలు చేశారు.

ప్రత్యేక ప్రణాళిక అమలు పర్చాలి

నిర్మల్ అర్బన్, జనవరి 3 : పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళిక అమలు పర్చి జిల్లాలో ఉత్తీర్ణత శాతం పెంచేలా కృషి చేయాలని డీఈవో డాక్టర్ రవీందర్ రెడ్డి పేర్కొ